## పార్టీ మారే గత్యంతరం మాకు పట్టలేదు

**డబ్బులు, పదవులకు అమ్ముడుపోయే వాళ్లం కాదు**

**అజయ్‌తోనే మా పయనం.. బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతాం..**

**అనవసర ప్రచారం చేస్తే సహించం**

**విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు**



మాట్లాడుతున్న కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు

ఖమ్మం, అక్టోబర్ 28: రాజకయాల్లో ఉన్నంత వరకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తోనే, బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతాం.. మాపై అనవరంగా బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు స్పష్టం చేశారు. శనివారం ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు దాదె అమృతమ్మ, గజ్జల లక్ష్మి, రాపర్తి శరత్, డిప్యూటీ మేయర్ పాతిమా జోహారా, బీఆర్‌ఎస్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, ముక్తార్ మాట్లాడారు. బీఆర్‌ఎస్‌లో గెలిచి వేరే పార్టీలోకి వెళ్లాల్సిన గత్యంతరం తమకు పట్టలేదని, మంత్రి అజయ్ కార్పొరేషన్ ఎన్నికల్లో మాకు టికెట్లు ఇచ్చి మా గెలుపుకోసం తీవ్రంగా కృషి చేశారని, అలాంటి వ్యక్తిని మోసం చేసి ఇతర పార్టీలోకి వెళ్లాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. రోడ్లు, డ్రైన్‌లు, జంక్షన్‌లు, భవనాలు తదితర నిర్మించి ఖమ్మానికి కొత్త అందాలను తీసుకొచ్చిన ఘనత అజయ్‌కుమార్‌దే అన్నారు. కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తూ.. లేని లేని పోని గందరగోళానికి గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఖమ్మంలో రాజకీయ స్వార్థం కోసం ఒకరిద్దరు కాంగ్రెస్‌లోకి వెళ్లినంత మాత్రాన బీఆర్‌ఎస్‌కు ఎలాంటి నష్టం జరగదన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సారథ్యంలో ఖమ్మంలో అజయ్‌కుమార్ గెలవబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ నాయకులు, కార్పొరేటర్లకు ఫోన్ చేయాల్సిన అవసరం ఏంటన్నారు. డబ్బులు, పదవులకు అమ్ముడు పోయేవాల్లం కాదన్నారు. చివరి వరకు అజయ్‌కుమార్‌తోనే ఉంటామని స్పష్టం చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్లు నీరజ, మందడపు లక్ష్మి, తోట గోవిందమ్మ రామారావు, జ్యోతిరెడ్డి, ముక్కాల కమల, బుర్రి వెంకట్‌కుమార్, నాయకులు గజ్జల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ తీన్‌మార్ పక్కా..

**ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి**

**కూసుమంచికి చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక**



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, అక్టోబర్ 28: ఆరు నూరైనా, నూరు ఆరైనా.. బీఆర్‌ఎస్ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం పక్కా అని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రానికి చెందిన ఆయా పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. మండలంలోని సాయి గణేష్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు గుండా చంద్రారెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ ఆడెపు వెంకన్న, మాజీ చైర్మన్ ఆడెపు పెద్ద వెంకన్న, మాజీ వైస్ చైర్మన్ బారీ రమేష్, మాజీ వార్డు సభ్యుడు ఆడెపు వీరభద్రం, గురప్ప, వీరబాబు, కరాటే మాస్టర్ శివతో పాటు వివిధ కుటుంబాలకు చెందిన 40 కుటుంబాల బాధ్యులకు ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేండ్ల సంది ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిందని అన్నారు. సంక్షేమ సారథి సీఎం కేసీఆర్‌కు పాలేరు నుంచి మంచి మెజార్టీ అందించి కానుకగా అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు. కూసుమంచి మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రచార మాధ్యమాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**జిల్లా ఉప ఎన్నికల అధికారి డి.మధుసూదన్‌నాయక్**



మాట్లాడుతున్న జిల్లా ఉప ఎన్నికల అధికారి మధుసూదన్‌నాయక్

మామిళ్లగూడెం, అక్టోబర్ 28: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్, సిటీ కేబుల్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని జిల్లా ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ ప్రింటింగ్ ప్రెస్, సిటీ కేబుల్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. శాసన సభ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, 127-ఏ సెక్షన్ ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామగ్రి ముద్రణ పనులు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తేదీ సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని సూచించారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రొఫార్మాలో సమర్పించాలని, వాటిని ఎంసిఎంసి కమిటీ పరిశీలించి 24 గంటల్లోగా అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామగ్రి ప్రతి వెంట ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్‌తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం(ధర)కు సంబంధించిన వివరాలను సమర్పించాలని తెలిపారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారిణి, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అదనపు పౌరసంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు, ఎం.సి.ఎం.సి. కమిటీ సభ్యులు ఫణికుమార్, సిటీ కేబుల్, ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎమ్మెల్యే కందాళ ఎన్నికల పర్యటన

కూసుమంచి/కూసుమంచి రూరల్, అక్టోబర్ 28: బీఆర్‌ఎస్ అభ్యర్థి, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల సభను మండలంలోని మునిగేపల్లి నుంచి ఆదివారం ప్రారంభించనున్నారు. ఇప్పటి వరకు గ్రామాల్లో పర్యటనను పరామర్శలు కాగా నవంబర్ 30న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆదివారం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. ఆయనతోపాటు మండలంలోని ప్రముఖ నాయకులు పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు మునిగేపల్లి, 9 గంటలకు అగ్రహారం, సాయిత్రం 5 గంటలకు నేలపట్ల, సాయిత్రం 6 గంటలకు కోక్యాతండా, రాత్రి 7 గంటలకు గట్టుసింగారంలలో పర్యటించనున్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కందాళ పర్యటన విజయవంతం చేయాలని గ్రామ శాఖల అధ్యక్షులు కోరారు.

## సీఎం సభ సక్సెస్‌తో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో ఆనందం



సీఎం సభలో పాల్గొన్న ప్రజలు

కూసుమంచి, అక్టోబర్ 28: ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి జిల్లాలో ఎన్నికల ప్రచార సభను పాలేరు నుంచి మొదలు పెట్టడం.. బహిరంగ సభ సక్సెస్ కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందం రెట్టింపు అయ్యింది. నాలుగు మండలాల నుంచి తరలి వచ్చిన ప్రజలకు సభా ప్రాంగణం నిండిపోయింది. సభలో సీఎం కేసీఆర్ మాట్లాడిన తీరుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఉపేందర్‌రెడ్డిని, బీఆర్‌ఎస్‌ని గెలిపిస్తే పాలేరులోని దళితులకు దళితబంధు అందరికీ ఇస్తానని సీఎం హామీ ఇచ్చారు.

**గ్రామాల్లో పార్టీ మ్యానిఫెస్టోపై ప్రచారం**

బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోపై గ్రామాల్లో ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కందాళ పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. శ్రేణులు అప్రమత్తంగా ఉండి పని చేయాలని కోరారు.

## దళితబంధు హామీ పట్ల హర్షం

కూసుమంచి రూరల్, అక్టోబర్ 28: పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో దళితబంధు పథకం అమలు చేస్తామని సీఎం కే.చంద్రశేఖర్‌రావు హామీ ఇవ్వడం పట్ల బీఆర్‌ఎస్ దళిత నాయకులు చాట్ల పరుశురామ్, రాయబారపు రమేష్ హర్షం ప్రకటించారు. జీళ్లచెరువు వద్ద శుక్రవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి విజ్ఞప్తికి స్పందిస్తూ ఈ మేరకు హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే కందాళకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం సేకరణను సజావుగా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

మామిళ్లగూడెం, అక్టోబర్ 28: రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వానాకాలం 2023-24 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై డీఆర్డీవో, సహకారశాఖ, వ్యవసాయ, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్య సేకరణకు జిల్లా వ్యాప్తంగా 230 ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, పొల్లు, మట్టి లేకుండా శుభ్రపరిచి కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, టార్పాలిన్, తూకం, తేమ పరీక్ష యంత్రాలు, టెంట్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ రోజుకారోజు ఆన్‌లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని, దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, అదనపు డీఆర్డీవో జయశ్రీ, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, ధాన్య సేకరణ కేంద్రాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

**BUSINESS OFFER**



★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050-All

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**PLOT FOR SALE**



★ఖమ్మం కొత్త కలెక్టరేట్‌కు అతి సమీపంలో వైరా రోడ్డుకు దగ్గరగా 3 రోడ్లు కలిగిన 800 గజాల స్థలం (4x200=800) అమ్మబడును. వివరాలకు సంప్ర|| సెల్ : 95020 77104
KMM

★ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ దగ్గర మెయిన్ రోడ్డుకు 5వ బిట్ కమర్షియల్ ప్లాట్ 400 గజాలు అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర|| సెల్ : 95020 77104
KMM

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.